WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

గురువారం 12 సెప్టెంబర్ 2024
పేజీలు : 8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

- మానుకోట జిల్లాలో హడావుడిగా కేంద్ర బృందం పర్యటన
- పొద్దుపోయాక వరద నష్టం పరిశీలన
- టార్చ్‌లైట్, సెల్‌ఫోన్ల లైట్ల వెలుతురులో కలియదిరిగిన అధికారులు
- ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం
- ఉల్లెపల్లి, సీతారాంతండా వాసులను వివరాలు అడిగి తెలుసుకున్న సభ్యులు
- పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, దెబ్బతిన్న రహదారుల పరిశీలన



# ఉరుకులు.. పరుగులు

**మహబూబాబాద్**

మూడు రోజులు కుంభవృష్టి వానలతో ఇండ్లు, పంటలు, వాహనాలు అన్నీ కోల్పోయి జనజీవనం అస్తవ్యస్తమై సాయం కోసం ఎదురుచూస్తున్న వేళ.. వరద నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్రం బృందం పొద్దుపోయాక మానుకోటకు చేరుకుంది. మూడు గంటల ఆలస్యంగా రాత్రి 7 గంటలకు ఖమ్మం నుంచి వచ్చి రాత్రివేళ ఉరుకులు.. పరుగులతో హడావిడి చేసింది. పల్లెల్లో అంతా నిద్రపోయే సమయానికి టార్చ్‌లైట్, వాహనాలు, సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో డోర్నకల్, మరిపెడ మండలా ల్లోని వరద ప్రభావిత ప్రాంతాలతో పాటు కొట్టుకుపోయిన వంతెనలను అతి కష్టం మీద చూశారు. సమయం లేకపోవడం, నేరుగా క్షేత్రస్థాయిలో పంటలను చూసే పరిస్థితి లేక వరదకు కొట్టుకుపోయిన పంటలను ఫొటో ఎగ్జిబిషన్, వీడియో రూ పంలో వీక్షించారు. పలువురి ఇంటికి వెళ్లి వరద ఎంత వచ్చింది.. నీటి ప్రవాహ ఉధృతిపై ఆరా తీసి ఏయే వస్తువులు పో యాయని అడిగి తెలుసుకున్నారు. అ లాగే రైతులను పలకరించగా పొలా ల్లో ఇసుక మేటలు, రాళ్లు కొట్టుకొచ్చి ఎకరానికి లక్ష దాకా నష్టం వచ్చిందని మీరే ఆదుకోవాలని సారు అంటూ వేడుకున్నారు. ఇలా చివరగా ముల్కలపల్లి లో రాత్రి 9.30గంటలకు పర్యటన ముగించుకొని మళ్లీ ఖమ్మం బయల్దేరారు. మహబూబాబాద్ జిల్లాలో వరద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బుధవారం రాత్రి కేంద్ర బృందం సభ్యులు కల్నల్ కేపీ సింగ్, మహేశ్‌కుమార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్‌కే కుష్వాహ, టీ నియలకన్నన్,

- మిగతా3లో

# రామప్ప అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష

# అక్కడ సీఆర్పీలే ఉపాధ్యాయులు



# ఉరుకులు.. పరుగులు





-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ శశివర్ధన్, స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జియాలజీ సురేంద్రమోహన్ మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి, సీతారాంతండా, గాలివారి గూడెం, పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జిలను పరిశీలించారు.

ముందుగా మరిపెడ రోడ్లు, భవనాల అతిథిగృహంలో మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ కేంద్ర బృందం సభ్యులకు స్వాగతం పలికారు. అక్కడినుంచి గాలివారిగూడెం మీదుగా ఉల్లెపల్లికి చేరుకున్నారు. గ్రామంలో నీట మునిగిన పంట చేన్లు, గ్రామంలోకి చేరిన నీటి ప్రవాహంపై ఫొటో ప్రదర్శనను వారు వీక్షించారు. అర్ధరాత్రి వరద రావడంతో భయపడ్డామని.. ప్రాణాలతో బయటపడ్డాం కానీ.. సర్వం కోల్పోయిన తమను అన్ని విధాలా ఆదుకోవాలని స్థానిక మహిళ బొట్టు కోటమ్మ కోరింది. అనంతరం వల్లోజు భిక్షం ఇంటిని పరిశీలించి వరద ప్రవాహంపై ఆరా తీశారు.

సీతారాంతండాలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఫొటో ప్రదర్శనతో పాటు ల్యాప్‌టాప్‌లో వరద ఉధృతిని కేంద్ర బృందానికి వివరించారు. తండాలో ఇస్లావత్ మంగీలాల్ గృహాన్ని పరిశీలించారు. వరద ఉధృతి ఎంతవరకు వచ్చిందని ఆ రోజు ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడేనా.. గతంలో ఎప్పుడైనా వరద వచ్చిందా.. అంటూ గృహ యజమాని మంగీలాల్, కవిత దంపతులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సీతారాంతండాకు నాలుగు సార్లు వరద వచ్చింది కానీ ఇంత తీవ్రత ఎప్పుడూ లేదని మంగీలాల్ బదులిచ్చారు.

ఇంట్లోని వస్తువులతో పాటు నిత్యావసరాలు, తినుబండారాలు, పత్రాలన్నీ వరద పాలయ్యాయన్నారు. ప్రాణాలు అరచేతులో పెట్టుకుని డాబాల మీదకు పరుగులు తీశామని చెప్పుకున్నారు. ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుందని, తండాను వేరే ప్రాంతానికి తరలిస్తే మంచిదన్నారు. ఆ తర్వాత కేంద్ర బృందానికి తండా మహిళలు పలు విషయాలను దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తండాను మరోచోటికి మార్చాలని, ఈ ముంపు భవిష్యత్తులో కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. భయంభయంగా బతుకుతున్నామని, మరో సురక్షిత ప్రాంతంలో తండాను నిర్మిస్తే బాగుంటుందని మహిళలు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగేంద్రరావు, తొర్రూరు ఆర్డీఓ నరసింహారావు, మరిపెడ తహసిల్దార్ డి. సైదులు, ఇరిగేషన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి ఎస్సీకాలనీకి కేంద్ర బృందం వెళ్లి వరద బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో సోమమ్మ ఇంటికి వెళ్లి ఆరా తీశారు. అలాగే వరద ధాటికి కొట్టుకుపోయిన ఆకేరు వాగు బ్రిడ్జిని పరిశీలించారు. అధికారులతో, రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్.అశోక్ అనే రైతు కేంద్ర బృందం సభ్యులతో మాట్లాడారు. ఒక్కో ఎకరానికి లక్ష రూపాయలు నష్టం జరిగిందని, పంట పొలాలలో ఇసుక మేటలు, రాళ్లు వచ్చి భూములు వ్యవసాయానికి పనికిరాకుండా ఉన్నాయన్నారు. ప్రభుత్వమే పంట పొలాలలో రేగడి మట్టి తొలగించి వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలని కోరారు.

**మా గోస పట్టదా?**

ఊహించిన వరదల నుంచి మానుకోట జిల్లా ప్రజలు ఇంకా తేరుకొనే లేదు. వరదల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చినా తక్షణ సాయమేదీ అందక ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. సాయంత్రం నాలుగు గంటలకు రావాల్సిన అధికారులు రాత్రి 7గంటలకు వచ్చారు. అకడినుంచి మొదలైన హడావిడి ఉరుకులు, పరుగులతోనే సరిపోయింది. రెండు బృందాలుగా విడిపోయిన సభ్యులు ఒక బృందం రోడ్లు, బ్రిడ్జిలకు జరిగిన నష్టాన్ని చూస్తూ వెళ్లారు. మరొక బృందం గ్రామాలు, తండాల్లో పర్యటిస్తూ ఫొటో ఎగ్జిబిషన్లను తిలకిస్తూ ఒకరిద్దరితో మాట్లాడుతూ ముందుకు సాగారు. బృందాల వెంట వాహనాల హడావుడి ఎకువైంది. త్వరగా వెళ్లాలనే ఆత్రుతో.. లేక సరైన టూర్ షెడ్యూల్ లేకనో ప్రజలు చెప్పేది అరకొరగా విని గాలికి వదిలేశారు. ప్రజలు తమ బాధలు చెప్పుకుంటుంటే వింటూ ఓకే కేంద్రానికి నివేదిస్తాం అంటూ వెళ్లిపోయారు. కేంద్ర బృందాల అలా వచ్చి ఇలా వెళ్లడం చూసి ప్రజలు ఇంత మాత్రానికి అసలు ఎందుకొచ్చినట్లు అంటూ విసుకున్నారు. గ్రామాల్లో, తండాల్లో ప్రజలు నిద్రపోయే వేళలు వచ్చి టార్చ్‌లైట్లు, కారు లైట్ల వేసుకొని వచ్చి నష్టాన్ని పరిశీలించడంతో తమ గోస పట్టదా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో రోజు పగటిపూట వస్తే తమ బాధలు వారికి కనబడేదని గ్రామస్తులు బృందాలు వెళ్లిన వెంటనే గుసగుసలాడుకోవడం వినిపించింది.

## అక్కడ సీఆర్పీలే ఉపాధ్యాయులు

### టీచర్లు లేక రెడ్డిపల్లి పాఠశాల విద్యార్థుల అవస్థలు



**మహాముత్తారం :** సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న సీఆర్పీలే ఆ పాఠశాల విద్యార్థులకు దిక్కయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో 35 మంది విద్యార్థులున్నారు. ఇటీవల చేపట్టిన బదిలీల్లో ఇక్కడి ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారు. ఇక్కడ ఎవరినీ నియమించకపోవడంతో పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న సీఆర్పీలు స్కూల్‌కు వచ్చి పాఠాలు బోధిస్తున్నారు. అధికారులు వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రామప్ప అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**ములుగు :** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు తదితరులతో కలిసి అధికారులతో రామప్ప అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. తెలంగాణలో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఏకైక కట్టడం రామప్ప అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యునెస్కో విధించిన గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. త్వరలో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ సైతం ములుగులో ఏర్పాటు కాబోతున్నదన్నారు. వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు, ప్రపంచ దేశాలకు చాటిచెప్పే యజ్ఞంలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలన్నారు. ఆలయానికి, చెరువుకు ఆటంకం కలిగించే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వబోమని సీతక్క స్పష్టం చేశారు. సమావేశంలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఇరిగేషన్ సీఈ విజయ్‌భాస్కర్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పాపారావు, టూరిజం ప్రిన్సిపల్ కార్యదర్శి వాణీప్రసాద్, కాకతీయ ట్రస్ట్ సభ్యుడు శ్రీధర్‌రావు, పురావస్తు శాఖ సూపరింటెండెంట్ స్మిత ఎస్ కుమారి, టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, పురావస్తు శాఖ డీడీ నారాయణ, సీఏ మల్లేశ్, రామప్ప ఈవో శ్రీనివాస్, డీటీవో శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన

**- పాల్గొన్న మట్వాడ సిఐ గోపి**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**

నగరంలోని మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగంపై మట్వాడ సీఐ తుమ్మ గోపి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిఐ గోపి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం నేటి సమాజంలో గంజాయి మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోతుంది. దీని ప్రభావం పిల్లల మీద ముఖ్యంగా పాఠశాల స్థాయిలోని పిల్లల మీద ఏ విధంగా పడుతుందో అవగాహన కలిగించారు. పిల్లలు చదువు విషయంలో చురుకుగా ఉండాలని, ఎలాంటి చెడు అలవాట్లు బారిన పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవులపల్లి కిరణ్ కుమార్, ప్రభాకర్, చౌకత్ అలీ మరియు సుదర్శన్ పాల్గొన్నారు.

# జనగామ గుండ్ల గడ్డ గణేష్ నవరాత్రుల మహోత్సవం





**జనగామ జిల్లా సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)**

జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి గత 33 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రులు జరుపుకుంటున్నారు 28 వార్డులో ఆ వాడకట్టు ప్రజలు పెద్దలు ప్రముఖులు పిల్లలు కోరిన కోరికలు తీర్చేవాడు కిష్ట బావి దగ్గర స్వచ్ఛమైన దేవుడు అని అవార్డు ప్రాముకులు చెప్తున్నారు గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్నదానం కార్యక్రమం జరిగింది ఈరోజు అన్నదాతలు ఎనగందుల శ్రీనివాస్ రాజు శ్రీలత భూమిక స్వప్నిక పూర్వాన్స్ కమిటీ సభ్యులు గుజనేని త్రియంబకేష్ చెల్రోజు నవీన్ కుమార్ ఆకుల నరేష్ గోగికర్ శివాజీ శేషు శ్రీకాంత్ మిట్టు బొల్లం కార్తీక్ నార్ల సాయి తదితరులు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగి.. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

**- మరిపెడ కమాన్ బజార్ వినాయక మండపంలో మహా అన్నదాన కార్యక్రమం**

**మరిపెడ,సెప్టెంబర్11 (ప్రజా జ్యోతి)**

విజయాలు కలిగించు వినాయక.. విఘ్నములుతొలగించు గననాధా అంటూ మరిపెడమున్సిపాలిటీతోపాటుమండలంలోని గ్రామాలల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ప్రజాప్రతిని ధులు, నాయకులు హాజరై ప్రారంభించారు. మరిపెడలోని కమాన్ బజార్ యూత్ బాయ్స్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో అన్నదాన దాత కొమ్మనబోయిన బిక్షం, కొమురమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆటంకాలు, విఘ్నాలు తొలగిపోయి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నిండేలా విఘ్నేశ్వరుడి దీవెనలు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



కమాన్ బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోతుల శ్యాం, బయ్య లక్ష్మణ్, వజ్జ దేవేందర్, కొమ్మనబోయిన బిక్షం,కొమురమ్మ,వజ్జ వెంకన్న నీలమ్మ,పోతుల వెంకన్న మంగమ్మ,పోతుల ఉపేందర్ యాకలక్ష్మి,వజ్జ మల్లయ్య శిరీష, పోతుల గోవర్ధన్ సుమలత,పోతుల ప్రవీణ్,సాయి, శివ, పోతుల సందీప్, గణేష్,నవీన్,వేణు, జస్వంత్,కమాన్ బజార్ యూత్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు ఆదర్శం..చాకలి ఐలమ్మ పోరాట తత్వం

**- సిపిఐ (ఎం) నేత నందిపాటి వెంకన్న**

**- సిపిఐ (ఎం)-సిఐటియు ఆధ్వర్యంలో వర్ధంతి**

**- అబ్బాయిపాలెం లో ఐలమ్మకు ఘన నివాళి**

**మరిపెడ,సెప్టెంబర్11 (ప్రజా జ్యోతి):**

భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం చాకలి (చిట్యాల) ఐలమ్మ చేసిన పోరాటం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగానిలుస్తుందని ఎన్నో ప్రజా ఉద్యమాలు వేదికగా ఆమె పోరాట స్ఫూర్తి మాకు ఆదర్శమని సిపిఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న అన్నారు. మంగళవారం రాత్రి చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకుని గ్రామంలోని నీళ్ల ట్యాంకు వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు..సిపిఐ(ఎం)-సిఐటి యు ఆధ్వర్యంలో జరిగిన సభలో వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. వెట్టి చేయించుకుని పైకం ఈయకుండా భూస్వాములు రకరకాల వేధింపులకు గురి చేసినప్పుడు వీర వనితలగర్జించిందన్నారు. దేశ ముఖ్ దొరలను వ్యతిరేకించి వారి దోపిడీ




విధానాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో అనేక గ్రామాలను విముక్తి కల్పించిన గొప్ప నాయకురాలు ఐలమ్మ అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మరింతగా ముందుకు సాగిందన్నారు. రానున్న కాలంలో మరెన్నో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి ఐలమ్మ చేసిన పోరాటం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య,సిపిఎం సీనియర్ నేత ఎర్ర వెంకన్న,సభ్యులు జినక సైదులు,జినక జామూర్తి,జిన్నా ప్రసాద్,జిన్నా మైసయ్య, తదితరులు ఉన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్టు

**- 250గ్రా.ల గంజాయి, రూ.3050 ల నగదు స్వాధీనం**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)**

ఇంతేహజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండి బజారు ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ ఎం శివకుమార్ తెలిపారు. వివరాలలోకెళితే హనుమకొండ న్యూశాయంపేటకు చెందిన షేక్ రషీదా (38) భర్త షేక్ మీరా సాబ్ వరంగల్ మండి బజార్ లోని మసీదు వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంది. నిందితురాలికి ఇద్దరు పిల్లలు, వికాలాంగుడైన భర్త ఉన్నారు. బిక్షాటన వల్ల వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి విక్రయించాలని నిశ్చయించుకుంది. 15రోజుల క్రితం బల్లార్ష వెళ్లి అక్కడ ఖలీమ్ అనే వ్యక్తి దగ్గర సుమారు అర కిలో గంజాయి 3వేల రూపాయలకు కొని ఇక్కడ మండి బజార్ ఏరియాలలో చిన్న చిన్న ప్యాకెట్లను చేస్తూ మసీద్ వద్ద గంజాయి తాగే వ్యక్తులకి అమ్ముతూ డబ్బులు సంపాదిస్తుంది. ఈ క్రమంలో బుధవారం గంజాయి అమ్ముదామని, ఒక సంచిలో 250గ్రా.ల ప్యాకెట్ తీసుకొని మండి బజార్ ఏరియా దగ్గరలోని మద్రాసి మసీద్ దగ్గర నిలబడి ఉండగా అటుగా వెళ్తున్న పెట్రోలింగ్ పోలీసు వారిని చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితురాలి నుండి రూ. 6250 ల విలువ గల 250గ్రా. ల గంజాయి, రూ. 3050 ల నగదు సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ



మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన, అక్రమ రవాణా చేసిన, దగ్గర ఉంచుకున్న మరియు గంజాయి తాగిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. వారిపై పీడి యాక్ట్ వేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి





**-డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య.**

**వెంకటాపురం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం కలెక్టర్ ఆదేశాలతో ఈనెల మూడవ తారీకు నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో లార్వా సర్వేతో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు.వెంకటాపురం మండలంలో గల మైతాపురం గ్రామంలో డాక్టర్ ఆశిష్ నేతృత్వంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఆయన తనిఖీ చేయడం జరిగింది.గ్రామంలో 60 ఇండ్లను తనిఖీ చేయగా 21ఇండ్లలో నీటి తొట్లు,డ్రమ్ములు,టైర్లు,ప్లాస్టిక్ వస్తువులలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం జరిగింది.వైద్య సిబ్బంది,గ్రామస్తులైన కొంచెం.నాగేశ్వరరావు,బొచ్చు. చంద్రయ్య,వట్టం.సతీష్,అంగన్వాడి ఆయా భాగ్యలక్ష్మి తో కలిసి తనిఖీ చేయగా పది ఇండ్లలోగల నీటితోట్లలో దోమల లార్వాను గమనించడం జరిగింది.లార్వా దోమ అవుతుందని అది కుట్టి మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని అది పుట్టకుండా చేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈరోజు క్యాంపులో 35 మందిని పరీక్షించగా కేవలం ఇద్దరు మాత్రమే జరపీడుతులు ఉన్నట్లు డాక్టర్ ఆశిష్ చెప్పారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీతో కలిసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించడం జరిగింది.చికిత్స పొందుతున్న వ్యక్తులను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. మందుల యొక్క లభ్యత గురించి ఆరా తీయడం జరిగింది.డ్యూటీ డాక్టర్, డ్యూటీ సిస్టర్ తో ఏ గ్రామం నుండి ఎక్కువ ఫీవర్ కేసులు వస్తున్నాయో ఎప్పటికప్పుడు ఆరోగ్య కేంద్రాధికారికి తెలియపరచాల్సిందిగా ఆదేశించడం జరిగింది.

## తరాల కళమ్మ కుటుంబానికి మహాజన గుడిసెవాసుల సంఘం బియ్యం అందజేత

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామ పంచాయతీ పరిధి అంబేద్కర్ నగర్ లో పేదలు గుడిసెలు వేసుకొని గత 9 సంవత్సరాలుగా నివసిస్తున్నారు.ఆ కుటుంబాలలో దళిత (మాల)కులానికి చెందిన అత్యంత పేదరాలు అయిన తరాల కళమ్మ ఉమ్మడి కుటుంబంతో వలస వచ్చి అంబేద్కర్ నగర్ లో బతుకు వెళ్లదిస్తున్న తరుణంలో గత 20 రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుడిసెలు కురిసి తడిసి చలి ఈదురుగాలి తీవ్రతలో మృతి చెందింది. గత కొన్నాళ్లుగా ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ నగర్ స్మశానంలో కళమ్మ మృతదేహాన్ని ఈనెల 2న అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది.కాగా దశదిన కార్యక్రమానికి ఎంఎస్పీ,ప్రజాపోరాటాల వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అంబేద్కర్ నగర్ మహాజన గుడిసెవాసుల సంఘం యువసేన కన్వీనర్ నాంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం తరాల కళమ్మ కుటుంబానికి 50 కేజీల సన్న బియ్యంను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ మహాజన గుడిసె వాసుల సంఘం కోఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ, తెలంగాణ మాల మహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చిలుకబత్తిని లూకాస్



మాల,నాంపల్లి స్వామి, బల్గూరి భద్రయ్య మాదిగ,రే పాకుల మమత, దండబోయిన కుమార్ యాదవ్,పారనందుల నర్సయ్య మాదిగ,మహ్మద్ సర్వర్,పన్నాల అభిలాష్ రెడ్డి,జాడి మల్లీశ్వరి నేత, పాస్టర్ జాషువ.ఏలూరి కొమురమ్మ,కొత్తూరి ప్రభాకర్ మాదిగ, కాశబోయిన సమ్మయ్య ముదిరాజ్, బొబ్బిలి సమ్మయ్య గౌడ్, నాంపల్లి రాజేశ్వరి,బత్తుల కోమల,మానికాల సూర్యమ్మ చెంచు,బత్తుల హన్మంతు,జాడి అర్జున్ మహాజన్,మహాజన గుడిసె వాసుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్లు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**-జనగామ కలెక్టర్ రిజ్వాన్ పాషాషేక్**

**బచ్చన్నపేట సెప్టెంబర్,11(.ప్రజాజ్యోతి)**

సీజనల్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అశ్రద్ధ చేయరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు.బుధవారం కలెక్టర్ బచ్చన్నపేట మండలంలో పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. అందుకు తగినట్లుగా వైద్యులు వైద్యం అందిస్తారని ప్రజలు కూడా సహకరించాలన్నారు. డెంగ్యూ జ్వరాలపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంట్లోని పాత వస్తువులను తొలగించాలని నీరు నిలవకుండా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు.అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశు ధ్యం మెరుగు కు చర్యలు తీసుకుంటున్నామన్నారు.దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన పరచడం జరిగిందన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అనంతరం డాక్టర్లు వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు.డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని,ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అశ్రద్ధ చేయరాదన్నారు.రక్త నమూనా లను జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నిస్టిక్ హబ్ కు పంపడమే కాకుండా త్వరగా తెప్పించుకుని అందుకు తగినట్లుగా వైద్యం అందించాలన్నారు.వైద్యశాల ఆవరణ కూడా నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నీలిబండ తండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ బానోతు సత్తమ్మ ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ , అంగన్వాడి టీచర్ బానోతు సత్తమ్మ ,చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషణ మాస ప్రాముఖ్యతనువివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఆయా, ఆశ వర్కర్, తల్లులు, గర్భిణీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన ఏఈఓ ల నియమకం





**మహాముత్తారం,సెప్టెంబర్ 11. ప్రజాజ్యోతి**

మండలంలోని ముత్తారం బోర్లగూడెం క్లస్టర్లకు నూతన వ్యవసాయ విస్తరణ అధికారులు నియమితులు అయినట్లు మండల వ్యవసాయ శాఖ పేర్కొంది. ముత్తారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రవళిక బోర్లగూడెం వ్యవసాయ విస్తరణ అధికారిగా శశి వర్షన్ నియమితులు అయ్యారు.రైతు బంధు రైతు భీమా రైతు ఋణ మాఫీ పంటల నమోదు వ్యవసాయ సంబంధిత పనులకు అధికారులను సంప్రదించాలని రైతులకు వ్యవసాయ శాఖ సూచించింది.

## స్నేహితుల ఔదార్యం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 11**



తమతో కలిసి చదువుకున్న పదవ తరగతి 2002 బ్యాచ్ కు చెందిన బండి శ్రీనివాస్ మృతి చెందడంతో తోటి మిత్రులు మండల కేంద్రంలో వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 30 వేల రూపాయలు, 50 కిలోల బియ్యం అందజేశారు. కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నరేందర్ మేడిపల్లి శ్రీనివాస్ పుల్ల సతీష్ బుర్ర రఘు, మూసాపూరి కుమార్ ఎం డి హైదర్బాషా మామిడి చెట్టు తిరుపతి పాసిగంటి రాజేందర్ మూసాపురి రవీందర్ ఆకుల రాజు మూసాపురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక



**పాలకుర్తి సెప్టెంబర్11( ప్రజా జ్యోతి )**

మండలంలోని పాల ఉత్పత్తి దారులు ,బి ఎం సి యు ల పాలకేంద్రం సొసైటీల నూతన కమిటీ ఎన్నిక కోసం సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది అధ్యక్షులుగా బొరెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కర్ర భాస్కర్,ఉపాధ్యక్షులు గా ముస్కు సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పాల ఉత్పత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలో పాల ఉత్పత్తుల కోసం బర్లు ఇస్తున్నారని మండలంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నరు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కోసం నిధులు మంజూరు చేయాలి.

**-కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్.**

**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11**



బుధవారం రోజున భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో పాటు కలెక్టర్ రాహుల్ శర్మ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ముంజంపల్లి మురళి మాట్లాడుతూ, సెప్టెంబర్ 25న నిర్వహించే చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో భాగంగా భూపాలపల్లి పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని, ఎమ్మెల్యేకు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మురళీధర్ ను అభినందించారు.

# గల్లీ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం పంపిణీ

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ శివనగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో గల్లీ బాయ్స్ యూత్ అసోసియేషన్ వారిచే నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో బుధవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ సంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు ఎనిమిది వందల మంది భక్తులకి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గల్లీ బాయ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు రవితేజ, మణి చరణ్, రాజేష్, చందు, సన్నీ, పాష, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవం.





**వెంకటాపురం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో అటవీ అధికారులు భారీగా మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆఫీసర్ చంద్రమౌళి మాట్లాడుతూ..మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూన్న అడవులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా అటవీ సంపదను కాపాడే ప్రయత్నంలో ప్రాణాలను పణంగా పెట్టి అశువుల బాసిన అమరవీరులకు జోహార్లు అంటూ నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో కొన్ని చెట్ల మొక్కలను పంపిణీ చేశారు.ఫారెస్ట్ కార్యాలయం పరిధిలో అమరవీరుల జ్ఞాపకార్థం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ దేవయ్య,రాజేష్,నారాయణన్,చంద్రమోహన్,రవికుమార్,నాగమణి,చిన్న క్క,ఎఫ్ బిఓ భవాని,ప్రణవి,లలిత,మౌనిక తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి

**-బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు**
**-బిల్లా సుధీర్ రెడ్డి.**

**రాయపర్తి మండలం,సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి.**



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండలం, జేతురం తండా గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహా అన్నదాన దాత దేవుడు వేణుగోపాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని,విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.ఆర్.ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరికీ పంటలు బాగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జాటోత్ అనిల్ బద్రు ,మురళి, నాయకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పై కళా ప్రదర్శన

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**




తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ఓ, డ్యాప్కో సహకారంతో కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా వరంగల్ బస్టాండ్ లో బుధవారం హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుంది. అవి రక్షణ లేని సెక్స్, కలుషితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు, సిరంజీలు, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భం ధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుందని తెలిపారు. హెచ్ఐవి అంటువ్యాధి కాదు ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుంది. సుఖ వ్యాధులు ఉన్న వాళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ. సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. ప్రతిఒక్కరూ హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలిస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి ఏమిరేపిన్ అనే మందు ద్వారా పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చని తెలిపారు. కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలి. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించడానికి అవకాశముంది. కళాకారులు పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలిపారు. ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 1097 గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి రక్త పరీక్షలు నిర్వహించి కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం స్వప్న మాధురి, ఐసిటీసి కన్సలర్ విజయలక్ష్మి, డిఎస్ఆర్సి శ్యామల, రాజు, మారి సంస్థ పిఎం విజయ్ మోహన్ మరియు కళాకారులు పోలేపాక సందీప్, అర్జున్, కృష్ణం రాజు, ప్రవీణ్, రజిని, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# రగులుతున్న స్మశాన వాటిక రగడ.





- పెట్రోల్ పోసుకుని ఓ యువకుడి హల్ చల్
- కాటిపై పడుకోని నిరసన
- స్మశాన వాటిక మాదని కాలినివాసులు,లేదు మా భూమి అంటూ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు
- తాత్కాలిక పరిష్కారం చేసిన తహశీల్దార్

**ఇనుగుర్తి సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని దళితుల కాలనీకి చెందిన స్మశానవాటికలో బుధవారం మాజీ సర్పంచ్ గుజ్జునూరి బొందయ్య కుటుంబీకులకు మరియు ఎస్సీ కాలనీ వాసులకు రసవత్తరమైన రగడ నెలకొంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి దళిత కాలనీకి చెందిన గుజ్జునూరి వెంకటయ్య అనే వ్యక్తి మంగళవారం మరణించడంతో దహన సంస్కారాలు కోసం కాలనీ వాసులు స్మశాన వాటికకు సంబంధించిన స్థలంలో చితి పేరుస్తుండగా,మాజీ సర్పంచ్ గుజ్జునూరి బొందయ్య కుటుంబీకులు వెంకన్న,వినోద్ జోక్యం చేసుకొని మాకు పట్టా అయినటువంటి సర్వే నెంబర్లు 512,483 లోగల 1.19 గుంటల విస్తీర్ణం గల భూమిలో దహన సంస్కారాలు చేయకూడదని,కేవలం స్మశాన వాటికకు సంబంధించిన స్థలంలో మాత్రమే దహన సంస్కారాలు చేయాలని ఆందోళనకు దిగారు.ఈ విషయం తెలుసుకున్న కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ శాంతిభద్రతల దృష్ట్యా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నంలో వినోద్ అనే వ్యక్తి పేర్చిన చితిపై పెట్రోల్ పోసుకొని ఆందోళన చెయ్యగా అది గమనించిన ఎస్సై మురళీధర్ రాజ్ ఆ వ్యక్తిపై నీళ్లు పోయించి అదుపులోకి తీసుకున్నారు.సమస్య ఎంతకి సద్దుమనగాక పోవడంతో ఎస్సై మురళీధర్ రాజ్ ఇనుగుర్తి మండల ఇన్చార్జ్ తాహశీల్దార్ కు సమాచారం తెలియజేయగా సంబంధిత తాహశీల్దార్ తల్లూరి దామోదర్ రెవెన్యూ బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల సమస్యలను విని వారి వద్ద ఉన్న పత్రాలను మరియు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ను పరిశీలించి పూర్తిస్థాయి విచారణ జరిపాక ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రస్తుతానికి మరణించిన వ్యక్తి దహన సంస్కారాలను యధావిధిగా స్మశాన వాటిక స్థలంలోనే చేయాలని ఇరు వర్గాలకు నచ్చచెప్పి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,సర్వేయర్ శ్రావణ్ కుమార్,సందీప్,ఐలయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ

**ఎల్ఐసి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్,**

**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :**



భారతీయ జీవిత బీమా సంస్థ అందిస్తున్న బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ ఉంటుందని పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వికేకే ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల స్థాయి ఏజెంట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసి ప్రవేశపెట్టిన జీవన్ లాబ్, జీవన్ ఆనంద్, జీవన్ ఉమాంగ్, జీవన్ ఉత్సవ్ లాంటి మరెన్నో పాలసీలు ఈనెల 31 తో గడువు ముగుస్తున్నాయని, వచ్చే నెలలో సరికొత్త పాలసీలు రాబోతున్నాయని అన్నారు. పాలసీదారులకు అనుకూలంగా ఉన్న పాలసీలను ఏజెంట్లు పాలసీదారులకు తెలియజేసి విక్రయించాలని సూచించారు. ఎల్ఐసి లో గణనీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయని, పేపర్ లెస్ వర్క్ లో భాగంగా ఆనంద పోర్టల్ లో పాలసీలు చేయాలని, కాలానికి అనుగుణంగా ఏజెంట్లు మార్పులు చెందాలని సూచించారు. ప్రతి ఒక్కరికి బీమా పాలసీ అందజేసి కుటుంబాలకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్ర, డెవలప్మెంట్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏజెంట్లు బాల్నే తిలక్ బాబు, దూదిపాల బుచ్చిరెడ్డి, వేముల కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, అక్కపల్లి రాజు, దుబాసి రవి, బలభద్ర హైమావతి, గట్టు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా శివకుమార్

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 11ప్రజాజ్యోతి:**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల రాజేశ్వరీ-సంపత్ ల కుమారుడు పాడుగుల శివకుమార్ మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి వరకు చదివిన తర్వాత ఇంటర్మీడియట్ చదువులకు మరిపెడలోని గురుకులంలో చదివి వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడిగా తన విధులు నిర్వహిస్తున్నాడు. 2012 నుండి ఖోఖో ఆటలో అత్యున్నత ప్రదర్శన కనబరుస్తూ ఎన్నోసార్లు వరంగల్ జిల్లా టీం నుండి ఆడి తనదైన రీతిలో గుర్తింపుగా పేరు తెచ్చుకొన్నాడు. తెలంగాణ టీం నుండి పాలు మార్లు క్రీడాకారుడిగా, కోచ్ గా గుర్తింపు పొందాడు. 2024-25 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకులుగా తాను పని చేసే పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. హైదరాబాద్ లో ఖోఖో బాలుర జట్టుకి హెడ్ కోచ్ గా నియమితులు అయ్యాడు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..నన్ను ప్రోత్సహించిన మేన మామ గుత్తికొండ బాలకృష్ణ, కోచ్ లు సురేష్, సదానందం, విజేందర్ లకి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపాడు.

# అటవీ అమరవీరుల త్యాగాలు మరవలేనివి



**నర్సంపేట/ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణంలో అటవీ అధికారులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ.విధి నిర్వహణలో ప్రాణాలను ఘనంగా పెట్టి అటవీ సంపాదను కాపాడే ప్రయత్నంలో అసువులు బాసిన అటవీ శాఖ అమరులుకు జోహార్లు అంటూ నర్సంపేట మండల కేంద్రంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందిభారీ ర్యాలీ నిర్వహించారు.అటవీ రక్షణ కోరకు అమరులిన ఫారెస్ట్ సిబ్బంది గురించి అమరవీరుల దినం పురస్కరించుకొని మౌనం పాటించి ర్యాలీ నిర్వహించిన నర్సంపేట రేంజ్ సిబ్బంది కె రీనా ఐ/సి ఫారెస్ట్ రేంజ్ అధికారి నర్సంపేట జె సుధాకర్ డివై రేంజ్ అధికారి, జి సోమ ఎఫ్ఎస్ఓ, యోగి ఎఫ్ఎస్ఓ, యోగి ఎఫ్బిఓ, యోగి ఎఫ్బిఓ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత,



**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :**

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది దళారులు ప్రజల దగ్గర తక్కువ ధర కు కొనుక్కొని పక్క రాష్ట్రానికి తరలిస్తున్న సమాచారం మేరకు 11 క్వింటాన్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై ప్రమోద్ కుమార్ వెల్లడించారు. వివరాల్లోకి వెళితే బుధవారం పోలీసు వారు పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని గట్ల కానిపర్తి శివారులో టాటా ఏసీ ట్రాలీ వాహనంలో ఉన్న రేషన్ బియ్యం దిగుమతి కి సిద్ధంగా ఉందని సమాచారం మేరకు , వెంటనే పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకోగా టాటా ఏసీ వాహనం బియ్యం లోడుతో ఉంది. మమ్మల్ని చూసి వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా వెల్లంపల్లి గ్రామానికి చెందిన ఎండి తాజుద్దీన్ వివిధ గ్రామాలలో ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ ధరకు అమ్మడానికి వెంకటేశ్వర బెన్ని రైస్ మిల్ వద్దకు వచ్చానని చెప్పడంతో నేరస్తుని,ట్రాలీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# కేటీఆర్ సేన సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా జన్నె శ్రీకాంత్

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 11ప్రజాజ్యోతి :**

కేటీఆర్ సేన సోషల్ మీడియా భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నె శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి మరియు నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు జన్నె శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు.

## బీసీ కుల గణనపై హైకోర్టు తీర్పు హర్షణీయం

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని**

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 11.**



మూడు నెలల్లో బీసీ కుల గణన పూర్తి చేయాలి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం పట్ల తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బీసీ కుల గణనపై ఎన్నో పోరాటాలు చేశామని వారు అన్నారు.ఎట్టకేలకు దీన్నిపై విచారించి 3నెలల్లో కుల గణన పూర్తి చేయాలని ఆదేశించడం తమ విజయమని పేర్కొన్నారు.ఈ తీర్పును తక్షణమే అమలు చేయాలని సమగ్ర కుల గణన లెక్కలను నోటిఫై చేసి దాని ప్రాతిపదికగా తీసుకొని అధికారికంగా ప్రకటించాలని తెలిపారు. దానికి అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లతో స్థాని క సంస్థల ఎన్ని కలకు వెళ్లాలని ఆయన సూచించారు. లేకుంటే బీసీలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేపడతారని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా సుధీర్ రెడ్డి.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి ) :**

మండలంలోని తాటికొండ గ్రామంలో బుధవారం చల్లా శశిరేఖమ్మ మరణించినందున గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమ సుధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి , బేతి రామచంద్రరెడ్డి కాయితి సత్తిరెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు , మృతురాలి కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ స్టూడెంట్

**- ఫెడరేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ ముక్కెర ముఖేష్,**

**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :**

మండలానికి నూతనంగా వచ్చిన ఎమ్మార్వో సత్యనారాయణ ను,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముక్కెర ముఖేష్ మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ సభ్యులు రేణిగుంట్ల నగేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా మీ వంతు కృషి చేయాలని ఎమ్మార్వో ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల నాయకులు జోసఫ్ మాదిగ, నవీన్ వంశీ రజినీకాంత్ అరుణ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించు విఘ్నేశ్వర

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 11.**

జి.ఎం.ఆర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున పురస్కరించుకొని బుధవారం రోజున గణనాథునికి తీరొక్క పూలు, పత్రులతో పూజలు నిర్వహించడం జరిగింది. ఐదవ రోజున పురస్కరించుకొని పూజా కార్యక్రమంలో రాచమడుగు లక్ష్మణరావు శాంత, రాచమడుగు దేవేందర్ రావు శిరీష ,తిరుపతి కుమార్ రమాదేవి ,సునిత సమ్మయ్య ,రాజయ్య మల్లక్క దంపతులు పూజలో పాల్గొని విఘ్నాలు తొలగించు విఘ్నేశ్వర అంటూ వేడుకొన్నారు. అనంతరం స్వామి వారి యొక్క తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అలాగే సాయంకాలం పూజానంతరం స్వామివారికి లక్ష పత్తినూల వస్త్రంతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత తిరుపతి,కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి కుమార్ యాదవ్ దుర్గారావు, గురువయ్య,



రామస్వామి, బాబురావు ,రెడ్డి ఓదెలు, రమేష్ మరియు మహిళా భక్తులు సుజాత, సుమ ,సుప్రజ ,కళావతి స్రవంతి ,కోమల ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి.

**-సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 11.**

జయశంకర్ జిల్లా భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్య కురిసిన అకాల వర్షాల కారణంగా ప్రాణ నష్టం ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం,వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, మరియు ఇతర జిల్లాల్లో చెరువులకు గండ్లు పడి పంట నష్టం జరిగిందన్నారు. వందలాది ఇల్లు మునిగిపోయాయి.మహబూబాబాద్ రైల్వే ట్రాక్ దెబ్బతిని రైళ్ల రాకపోకలు బంద్ కావడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా కొన్ని జిల్లాలలో మొత్తం పంటలు,ప్రాణ నష్టం జరిగినకూడా కేంద్రం ప్రభుత్వం ఇంతవరకు ఏలాంటి ఆర్థిక సహకారం చేయలేదన్నారు.రాష్ట్రంలో అకాల వర్షాల (తుఫాను) కారణంగా జరిగిన




నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పదివేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్,కృతరాజ్ సతీష్,నెరెళ్ల జోసెఫ్, జోగేశ్,పీకరవి,కాంతారావు,తిరుపతి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం

**టేకుమట్లసెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి న్యూస్**




వ్యాసపౌర్ణమి సందర్భంగాగురు వందనకార్యక్రమం మండలకేంద్రంలోని మండలవిద్యా వనరులకేంద్రయందు జిల్లాఉత్తమ ఉపాధ్యాయులను మండలకేంద్రంలో సన్మానకార్యక్రమం సభాధ్యక్షులుగా గంపలస్వామి,ప్రధాన కార్యదర్శికుడికాల శ్రీనివాస్,ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథితులుగా మండలవిద్యాధికారి కోడెపాకరఘుపతి , ఎంపీడీవోఅనిత, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మంద్రశ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య,తపస్ జిల్లా అధ్యక్షులుములకల్ల తిరుపతి,ప్రధాన కార్యదర్శిపత్తి వెంకటరామిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొట్టెప్రసాద్ పాల్గొన్నారు. అనంతరంఎంపీడీవో అనితమాట్లాడుతూ నేనుకూడా ఉపాధ్యాయవృత్తి నుంచివచ్చిఈరోజు ఈ స్థానంలోఉన్నానని అన్నారు. ఉపాధ్యాయులే సమాజనిర్మాతలని కొనియాడారు.ప్రభుత్వ స్కూల్లోకివచ్చేపేద విద్యార్థులనుఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలనిచెప్పారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూభారత్ ను విశ్వగురువుగా నిలపాలనికోరుతూ ఉపాధ్యాయుల యొక్కపాత్రనుగుర్తు చేశారు.తదానంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగామెమోరండం పూలమాల, శాలువాలతో, సన్మానించారు. ఈ కార్యక్రమంలోబండారి రమేష్,శంకర్రావు, గోపగానిభాస్కర్, రఘుపతి,మండల కోఆర్డినేటర్ వీరవీన్ కుమార్,ఐఆర్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరైన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలి.









-మున్సిపాలిటీ ఆదాయం సముకూర్చుకునే మార్గాలను అన్వేషణ చేయాలి.
-దేవాలయ పరిసరాల్లో మాంసాహార, మద్యం దుకాణాలు తొలగించాలి.
-సింగరేణి క్వార్టర్స్ లో పారిశుధ్య కార్యక్రమాలు అధ్వాన్నం .
-మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 11.**

కలెక్టర్, శాసనసభ్యుడు చెప్పినా పనులు చేయకపోతే మున్సిపల్ కమిషనర్ ఎందుకు ఉన్నట్లు అని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్. కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ సేగ్గం వెంకటరాణి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.సీఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని, కార్మికుల నివాస గృహాలకు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని, సింగరేణి సంస్థ గనులు ఏర్పాటులో ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రాంత అభివృద్ధి భాధ్యత మేము తీసుకుంటామని చెప్పారని, ఇపుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇచ్చిన మాటలు నీటి మూటలు అయ్యాయని, అభివృద్ధిని విస్మరించారని అన్నారు.సింగరేణి పరిధిలో నున్న వార్డుల్లో వ్యర్ధాలు తొలగించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.జి.ఎం సర్వసభ్య సమావేశానికి ఎందుకు రాలేదని, వాళ్లు రాని సమావేశం నిర్వహించడం దండగేనని, మున్సిపల్, సింగరేణి ఒకరి మీద ఒకరు పెట్టుకుని నాలుగున్నర సంవత్సరాలు నుండి వ్యర్ధాలు తీసిన పాపాన లేదని, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.మున్సిపల్ ఆస్థులు పరిరక్షణకు ఐరన్ ఫెన్సింగ్ వేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధముగా చర్యలు చేపట్టాలన్నారు.చెరువు శికాల్లో అనుమతి ఇచ్చారు..... ప్రభుత్వ భూములు పరిరక్షించకపోతే మనం ఉండి దేనికి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాద్యత మీకు లేదా అంటూ కమిషనర్ ను ప్రశ్నించారు. కుక్కలు, కోతులు బెడద తీర్చేందుకు గతంలో కౌన్సిల్ ఆమోదం తెలిపినా ఎందుకు పట్టించుకోవడం లేదని, చెట్లు పెంచాల్సిన బాధ్యత చేపట్టాలని ఆదేశించారు.స్వచ్ఛ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయాలని, ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు, అదేం బ్రహ్మ విద్య కాదుకదా ఏదేని ప్రమాదం జరిగితే ఎం చేస్తారని, నీ సొంత వాహనం అయితే ఇలానే చేస్తారా అంటూ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తున్నా ఎందుకు చేయడం లేదు. ప్రతి సమావేశంలో ఈ అంశాలనే చర్చిస్తున్నాము కదా ఇబ్బంది ఉంటే కలెక్టర్ లేదా నా దృష్టి కి తేవాలి కదా ఎన్నాళ్లు పెండింగ్ పెడతారని అన్నారు. అదేం అంటే ప్రతిదానికి సిబ్బంది కొరత అంటారు... సిబ్బంది కొరత ఉందని ఎపుడైనా నాకు చెప్పారా... మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది నియామకం చేపడతానని అన్నారు. డివైడర్లలో చెట్లు నరికించావ్ తిరిగి చెట్లు పెట్టవా మరి చెట్లు నేను పెట్టుకుంటాను ... ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి ఆదాయం రావాలి.. ప్రభుత్వ ఆస్థులు పరిరక్షణకు ఫెన్సింగ్ చేయాలి అన్నారు. హొర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలని, రహదారులపై పశువులు సంచరించకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఆబ్కారీ శాఖ నుండి కానిస్టేబుల్ వస్తారా... మీ అధికారి ఎందుకు రాలేదని, ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలని సిండికేట్ బంద్ కావాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టాలని పోలీస్, ఆబ్కారీ అధికారులకు సూచించారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న ఇసుక లారిపై చర్యలు తీసుకోవాలి, కమిషనర్ కు సర్వాదికారాలున్నాయి ఉపయోగించండి.. ఆదాయం పెంచండని ఆదేశించారు. రహదారుల ప్రమాదాల్లో మరణించిన నివేదికలు ఆధారంగా సరిహద్దులో వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయుటకు సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. భూపాలపల్లిలో ప్రతి వారం పశువుల సంత నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సంత ఏర్పాటు ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని, సంత ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. జంతువధ శాలను వినియోగంలోకి తేవాలని, వధ చేసే జంతువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పశు సంవర్ధక శాఖ అధికారులు తనిఖీలు చేయాలని అన్నారు. డా బిఆర్.అంబేద్కర్, రాజీవ్ గాంధీ,.ప్రొఫెసర్ జయశంకర్ అలాగే మంజూర్ నగర్ లో కూడళ్ళు ఏర్పాటు చేయుటకు అంచనాలు, అదేవిధంగా టెండర్లు పిలవాలని సూచించారు. రాజ్యాంగం 73, 74 సవరణల ప్రకారం మున్సిపాలిటీలకు సర్వాదికారాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆదాయం సమకూర్చుకునే విధంగా అవకాశం కల్పించిందని, మన ఆదాయం ఇతరులు దోచుకునే పరిస్థితి ఉందని మనమే ఆదాయం పెంచుకోవడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోనో కార్పస్ మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు పెంచాలన్నారు. అన్ని వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు ద్వారా ప్రతి ఇంటి నుండి వ్యర్ధాలు సేకరణ జరగాలని అన్నారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయుటకు సింగరేణి సంస్థ ద్వారా చర్యలు తీసుకోవాలని చెప్పినా ఎందుకు పట్టించుకోకుండా అలసత్వంగా ఉన్నారని, తక్షణమే స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు సింగరేణి సంస్థకు లెటర్ వ్రాయాలని తెలిపారు. ఏదేని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తేవాలని అన్నారు. దేవాలయాల వద్ద మాంసాహార, మద్యం దుకాణాలు తొగించాలని అన్నారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని అన్నారు. ఇండ్ల మీద నుండి వెళ్లిన 12 కెవి విద్యుత్తు లైన్ మార్చుటకు చర్యలు చేపట్టాలని, కలెక్టర్ కార్యాలయం ముందు పాత్రికేయులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు విద్యుత్ కనె క్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు భవిష్యత్ ను దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఇక్కడ పని చేయడం ఇష్టం లేకపోతే..మీకు ఇష్టం ఉన్న చోటుకు వెళ్ళండి నాకేం.అబ్యంతరం లేదు వేరే అధికారులు వస్తారు అని అన్నారు. కమిషనర్ పర్యవేక్షణ చేయండి... అలసత్వం వీడండి. మురుగునీరు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రం చేయండి... సింగరేణి వినకపోతే చర్యలు తీసుకోండి.. ఉపేక్షించేది లేదని శాసన సభ్యులు స్పష్టం చేశారు.ఈ సర్వసభ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాలోతు లింగునాయక్

**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :**



ఏ తల్లి నిన్ను కన్నదో ఆ తల్లిని కన్న భూమి గొప్పది రా అంటూ సినీ కవి మాతృభూమి గొప్పతనాన్ని చాటాలి. ఆ వరుసలోని కన్న ఊరి కోసం ఆపదలో ఉన్న ప్రజల కోసం తన వంతుగా ఏదో విధంగా సహాయం చేసి కన్న ఊరి రుణం తీర్చుకోవాలని ముందు వరుసలో ఉన్న వ్యక్తి మాలో తూ లింగ నాయక్. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరుపుల బాలు ఇల్లు కూలిపోవడంతొ ఇంటిని చూసి చలించిపోయిన మాలొతు లింగునాయక్ తనవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మాలోతు లింగునాయక్ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదు తన ఇంట్లో నిత్య అవసర సరుకులు మరియు దుస్తులు, బియ్యం అంతా పాడైపోయింది. ఎక్కడ తల దాయలో కూడా తెలియని పరిస్థితి వారిది, రోజు ఇద్దరు భార్య భర్తలు కూలీ చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ పెద కుటుంబానికి ప్రకృతి ఇలా ఇంటిని కూల్చడం పై తన బాధను తెలియ పర్చారు. మండల అధికారులు మరియు జిల్లా కలక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని తెలియపర్చారు.ఈ కార్యక్రమములో మాలోతు భాష,బలరాజ్, మాలోతూ చరణ్. శోభన్ గణేష్,రాజు, సరోజన ,రాకేష్, జరుపుల సునీల్, అనిల్,జీవన్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నష్ట వివరాల ప్రతిపాదనలు తక్షణమే సమర్పించండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- బల్దియా పరిధిలోని 66 డివిజన్లలో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా ప్రతిపాదనలు రూపొందించండి
- ఇంజనీరింగ్ అధికారులతో వరద నష్ట అంచనాపై సమీక్షా

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**

భారీ వర్షాల వల్ల నగరంలో జరిగిన నష్టానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమావేశమై వర్షాల వల్ల జరిగిన నష్టం, బల్దియా వ్యాప్తంగా మంచినీటి సరఫరా తదితర అంశాలపై డివిజన్ల వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లు రహదారులు మంచి నీటి సరఫరా పైప్ లైన్లు తదితర నష్టాలపై డివిజన్ల వారీగా తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లకు సమాంతరంగా మంచినీటి సరఫరా జరగాలని, ముఖ్యంగా రాంపూర్,అండర్ రైల్వే గేట్ ప్రాంతాలలో నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు రాంపూర్, ఏనుమాముల ప్రాంతాల వద్ద సంపు నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచించారు. నీటి సరఫరా కొనసాగే సమయంలో కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ లో ప్రత్యేకంగా జనరేటర్ ను ఏర్పాటు చేయాలని మేయర్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఈ ఈ లు శ్రీనివాస్, మహేందర్, డి ఈ లు సంతోష్ బాబు, సారంగం, కృష్ణమూర్తి, రవి కిరణ్, రంగారావు, శివానంద్, శ్యామ్ మోహన్, రాజ్ కుమార్, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అక్రమ కట్టడాలు కూల్చివేత

## -కొన్ని ఇండ్లను మాత్రమే కూల్చివేశారని అధికారులపై మండిపడుతున్న బాధితులు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామం ఉప్పరపల్లి క్రాస్ వద్ద ప్రభుత్వ భూమి సర్వే నెం: 32 లో భూమిని అక్రమముగా ఆక్రమించి నిర్మించిన. 6 ఇండ్లను వర్ధన్నపేట తహసీల్దార్ కట్ర్యాల పంచాయతీ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కూల్చడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు సంఘ వెంకటేశ్వర్లు ,సంఘ కవిత, లబో దిబో అని బోరుణ విలపించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఇండ్ల ను రెవెన్యూ అధికారులు జెసిపి ద్వారా నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిలో షాపుల నిర్మాణంతోపాటు ఇండ్ల నిర్మాణానికి అక్రమంగా నిర్మించారని తమకు ఫిర్యాదు రావడంతో ఆ ప్రకారంగా వాటిని నేలమట్టం చేసినట్లు రెవెన్యూ తాసిల్దార్ విజయసాగర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఇల్లు నిర్మించుకున్న బాధితులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇల్లు కూలగొట్టడం అన్యాయమని తమకు న్యాయం చేయాలని తాము డబ్బులు పెట్టి కొనుగోలు చేశామని అప్పటినుండి లేని అధికారులు ఇల్లు నిర్మించి నకా దౌర్జన్యంగా ఇల్లు కూలగొట్టడం ఎంతవరకు న్యాయమని బాధితులు వాపోయారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కవిత అనే బాధిత మహిళ మాట్లాడుతూ... తమకు ఇద్దరు పిల్లలని భర్త ఆరోగ్యం బాగోలేదని మూడు లక్షల పెట్టి ఇల్లు నిర్మించుకున్నామని తాము కొనుగోలు చేశామని ఆన్లైన్ ద్వారా ఇంటి నిర్మాణానికి పర్మిషన్ కూడా తీసుకున్న తర్వాతే ఇల్లు నిర్మించామని అప్పుడు లేని అభ్యంతరం నిర్మించినాక ఎందుకు ఎలా వచ్చిందని తమకు న్యాయం చేయాలని బాధితుతులు అధికారులు తీరుపై మండిపడుతున్నారు. ఉప్పరపల్లి క్రాస్ లో రెండు ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమిలో పలువురు అక్రమ నిర్మాణాలు చేసుకున్న అన్నిఇండ్లను కూల్చివేయకుండా కొన్ని ఇండ్లనే కూల్చి మిగతా ఇండ్లను కూల్చకపోవడం లో అంతర్యమేమిటి అని మొత్తం నేలమట్టం చేయాలని కొందరివి మాత్రమే చేశారని దీనిపై చట్టపరంగా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అటవి శాఖ అమరవీరుల దినోత్సవం

**గంగారం సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**



గంగారం మండల కేంద్రంలోని అటవీ శాఖ గంగారం రేంజ్ అధికారి శ్రీనివాసన్ ఆధ్వర్యంలో గంగారం రేంజ్ ఆఫీసు నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అటవీ శాఖ అమరవీరులను స్మరించుకుంటూ ర్యాలీ తీశారు అనంతరం శ్రీనివాసన్ మాట్లాడుతూ డ్యూటీలో ప్రాణాలు అర్పించిన ప్రతి అధికారి తలుసుకుంటూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు జోహార్లు అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ డి ఆర్ ఓ సతీష్ కర్ణ నాయక్ సెక్షన్ ఆఫీసర్లు లక్ష్మణ్ రాములు వెంకన్న బాల బీట్ ఆఫీసర్లు రమేష్ విష్ణు పూల్ సింగ్ సాగర్ సత్యం జ్ఞానేశ్వర్ భాస్కర్ సుధీర్ చందూలాల్ జ్యోతి సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

## -బారీగా 12 లక్షల 48 వేల విలువ గల 480 క్వింటాళ్ల పి.డి.ఎస్ బియ్యం పట్టివేత



**వర్ధన్నపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :**

వర్ధన్నపేట. ప్రభుత్వం పేదల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యంను కొందరు అక్రమార్కులు అక్రమంగా నిల్వ ఉంచి తరిలిస్తున్న వాటిని అరికట్టుటకు కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్ అధేశాలతో, టాస్క్ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆద్వర్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో టాస్క్ఫోర్స్ సిబ్బంది నిఘా ఉంచి, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేశ్వరి రైస్ మిల్లు వర్ధన్నపేటలో నిల్వ వుంచుటకు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు పి.డి.ఎస్ బియ్యం కొనుగోలు చేసి వాహనాలలో తరలిస్తున్నారు. అనే సమాచారంతో వర్ధన్నపేట పోలీసుల సహాయంతో, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడు చేయగా TS 30 TA 1851 మహీంద్రా మినీ వాహనంలో పి.డి.ఎస్ బియ్యంను తీసుకురాగా వాహనంను అదుపులోకి తీసుకోగా డ్రైవరు బాలు పారిపోయాడు, మహేశ్వరి రైస్ మిల్లు ఓనర్ కొత్త రాజును అదుపులోకి తీసుకుని మిల్లును సోధా చెయ్యగా సుమారు 12 లక్షల 48 వేల విలువ గల 480 క్వింటాళ్ల పి.డి.ఎస్ బియ్యంను వాహనాల ద్వారా దింపుకొని నిల్వ ఉంచినట్లు గుర్తించి, విచారణ నిమిత్తం నింధితుడిని స్వాధీనపర్చుకున్నా సొత్తుతో వర్ధన్నపేట పోలీసులకు అప్పగించడం జరిగింది.నింధితుడి వివరాలు. 1.కొత్త రాజు, తండ్రి: వెంకన్న, వయస్సు: 32 సం ,, వృత్తి రైస్ మిల్లు వ్యాపారం (మహేశ్వరి రైస్ మిల్లు-వర్ధన్నపేట) నివాసం తిర్మలాయపల్లి, రాయపర్తి మండలము. 2.బాలు(డ్రైవరు) పరారీలో ఉన్నాడు. ఇట్టి దాడులలో పాల్గొన్న టాస్క్ఫోర్స్ ఏ.సి.పి మధుసూదన్,ఇన్స్పెక్టర్ ఎస్.రవికుమార్,ఎస్.ఐ శరత్, టాస్క్ఫోర్స్ సిబ్బంది మరియు వర్ధన్నపేట పోలీస్ సిబ్బందిని కమిషనర్ ఆఫ్ పోలీసు- వరంగల్ అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్ అభినందించారు.

# అసభ్య పదజాలంతో దూషించిన సొసైటీ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలి

## -కాంగ్రెస్ నాయకుడు కాస యాకయ్య

### -వృక్ష సంపదను కాపాడుకోవాలన్న వారిపై దూషించిన సొసైటీ చైర్మన్




**నరసింహుల పేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**

నర్సింహులపేట మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ బ్యాంకు ఆవరణలో గత 40 సంవత్సరాలుగా ఉన్న వృక్షాలను ఎలాంటి కారణం లేకుండా జెసిబి సహాయంతో తొలగిస్తున్న సొసైటీ చైర్మన్ సంపేట రాముని స్థానిక మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు కాస యాకయ్య వృక్ష సంపదను కాపాడుకోవాలని సదుద్దేశంతో వారిని ప్రశ్నించగా సంపేట రాము యాకయ్యపై దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో ఎన్నో ఆనరాన్ని మాటలు అన్నాడు అక్కడ ఉన్న వారంతా సంపేట రాము ప్రవర్తన పై అసహనం వ్యక్తం చేశారు అందువల్ల మండల యూత్ లీడర్ అయినటువంటి కాస యాకయ్య తనను తిట్టిన సంపేట వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని క్రిమినల్ చట్టాలను పెట్టి మరల ఇటువంటి వి పునరావృతం కాకుండా చూడాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు పై కాంగ్రెస్ నాయకులు కాస యాకయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరసింహుల పేట మండల కేంద్రంలో అధికారులు, నాయకులు ఎంతో హుందాగా ప్రవర్తిస్తారని కానీ ఇలా ఎలాంటి కారణాలు లేకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడిన దాట్ల గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ సంపేట రాము పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు వారిని కోరానన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నరసింహుల పేట గ్రామ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని యాదగిరి, యాకన్న, వెంకన్న, మున్వార్, భాష, నిమ్మల శ్రీను, సతీష్, కుమార్ గౌడ్, అనిల్ నాయక్, వివిధ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలి

**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :**




మహిళలు,పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం క్షేత్ర సిబ్బంది కుక్కల కల్పన ఏర్పాటు చేసినటువంటి మహిళ సాధికారితకతో జీవనోపాదులను పెంపొందించడం అనే అంశంపై మహిళలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక శాఖ వారి ఆర్థిక సహకారంతో జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో గ్రామం లో 90 రోజుల ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 90 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం పరుచుకొని ప్రతి మహిళలో కుటుంబ పోషణకు చేదోడు వాదోడిగా జీవనోపాదులను కొరకై వివిధ రంగాలలో నైపుణ్యతలను ప్రదర్శించి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని అన్నారు. వ్యవసారంగములో మహిళ పాత్ర గణనీయంగ వ్యవసాయ రంగంలొ మహిళలు ఎంతో కీలకంగా వివరించడంతోపాటు కుటుంబ పోషణలో కూడా ముఖ్య భూమిక పోషిస్తున్నారని వివరించారు. ప్రతి రంగంలో కూడా అత్యంత స్థాయికి ఎదగడమే కాకుండా ఆర్థికంగా ఎదగాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం అనునిత్యం మహిళా సాధికారత కోసం జీవనోపాదులను మెరుగుపరచడం కొరకై జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ సహకారంతో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ సొసైటీ అధ్యక్షులు కోసరి గోపాల్ , జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ కోఆర్డినేటర్ ఆడేపు.సబిత నవయుగ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఎడ్ల రజిత ఎం.ఐ.ఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్ పి యు మేనేజర్ గుడిమల మానస , టెక్నికల్ కోఆర్డినేటర్ ప్రమోద్, క్షేత్ర సిబ్బంది కుక్కల కల్పన, రాంబాబు, తిరుపతి, ప్రశాంత్ మరియు మహిళలు పాల్గొన్నారు.

# చెత్తలో పడేసిన.."చింతలపల్లి గ్రామాపంచాయితీ రిక్షాలు" పట్టించుకొని పంచాయితి అధికారులు..!

-ప్రధాన రోడ్ల మీద చెత్త చెదారం
-మూన్నాల్లకే రోడ్ల పై పడేసిన గ్రామా పంచాయితీ రిక్షాలు
-సంగెం మండలంలో చెత్త రిక్షాలకు మోక్షమెప్పుడో...
-కొన్ని గ్రామాలలో ఐదేన్లయిన వాడకంలోకి రాని డంపింగ్ యార్డులు



**సంగెం,సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది.గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగేళ్ల క్రితం డంపింగ్ యార్డులను నిర్మించి చెత్త రిక్షాల ద్వారా చెత్తాచెదారాన్ని తరలించాలని సూచించింది.ఆ బాధ్యతను గ్రామపంచాయతీలకు అప్పగించింది.అయితే అప్పటినుంచి ఇప్పటివరకు చిత్తవేయలేక అసంపూర్తిగానే మిగిలిపోయాయి.దీంతో గ్రామాలలోని వీధులలో చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.పలువాడలలో దుర్వాసన వెదజల్లడంతో అవస్థలు పడుతున్నారు చెత్త రిక్షాలు చెత్తలో పడేసిండ్లు..అధికారులు చర్య తీసుకోండి..గ్రామాలలో ఇంటింటికి తిరిగి చెత్తాచెదారాన్ని సేకరించడానికి కేంద్రం ఇటీవల స్వచ్ఛ భారత్ మిషన్ పథకం ప్రవేశపెట్టింది.చెత్త సేకరణకు రిక్షాలను మంజూరు చేసింది.జనాభాను బట్టి ఒక్కొక్క గ్రామానికి ఒకటి రెండు రిక్షాలను కేటాయించింది.పంచాయతీ సిబ్బంది చెత్త బండ్ల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలి.అయితే పంచాయితీలు చొరవ చూపించకపోవడంతో మంజూరైన రిక్షాలను వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది.దీంతో చాలా గ్రామలలో నిరూపయోగంగా ఉన్నాయి.ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అందజేసిన రిక్షాలను సంబంధిత పంచాయతీ అధికారులు వినియోగించుకోకపోవడంతో గ్రామాలలోని పలు విధులలో చెత్త చేదారం,పేరుకుపోతొంది.కొన్ని గ్రామాలలో ఇప్పటి వరకు బ్లీచింగ్ పౌడర్ విధులలో చల్లకపోవడంతో దుర్వాసనతొ గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.మరి కొన్ని గ్రామాలలొ పంచాయితీ సిబ్బందికి పంచాయితీ కార్యదర్శులు పని చెప్పిన కార్యదర్శుల పైన తిరగపడుతున్నారని పంచాయితీ కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి..?ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి డంపింగ్ యార్ధులను వాడకంలోకి తేవాలని,చెత్త రిక్షాలను వినియోగించుకొని పారిశుధ్య పనులను చేపట్టాలని,చింతలపల్లి గ్రామపంచాయితికి సంబంధించి చెత్త రిక్షాలు రోడ్డు ప్రక్కన చెత్తలో పడేసిన వారి పై చర్యలు తీసుకొని వాడకంలోకి తేవాలని గ్రామ ప్రజలు పై అధికారులను కోరుతున్నారు.

# గార్ల మండల కేంద్రం లో ఉన్న వినాయక మండపాలకు నిమజ్జన ఖర్చులు,బియ్యం వితరణ చేసిన హతిరాం నాయక్

-వినాయక మండపాలకు బియ్యం వితరణ




**గార్ల,సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన గార్ల పట్టణంలోని సుమారు 31 వినాయకుని విగ్రహాల నవరాత్రుల కార్యక్రమాలకు, గార్ల మండల కాంగ్రెస్ నాయకులు వినాయకుని భక్తుడు బానోతు హాథిరాం ఆధ్వర్యంలో మరియు ఫ్రెండ్స్ యూత్ కలిసి సెప్టెంబర్ 11 న హిందువులు మైనార్టీలు సమైక్యంగా, భిన్నత్వంలో ఏకత్వమని తెలుపుతూ సుమారు 40 మంది కలిసి గార్ల లోని ప్రతి వినాయకుని విగ్రహాలకు 25 కేజీల బియ్యం మరియు మూడు వేల రూపాయల నగదు అందజేసినారు. ఈ విధంగా నవరాత్రుల సందర్భంగా హాథిరామ్ నాయక్,గార్ల, పట్టణంలోని విగ్రహాలన్నీటికి తన వంతు సహాయ సహకారాలు అందించినందుకు భక్తులందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల ప్రముఖులు యువకులు, గుండా వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ వెంకట్ లాల్ మాజీ జెడ్పిటిసి ఝాన్సీ, శంషాబాద్ బేగం తాళ్లపల్లి కృష్ణ పుల్లూరు వెంకటరెడ్డి రావూరి వెంకట్రామయ్య ఆళ్ల సాంబశివ రావు, యం.డి రహీం,యం.డి. షబ్బీర్,షేక్ అబ్బాల్,షేక్ సద్దాం, షేక్ సలీం,ఎడ్ల సుమంత్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశునికి ప్రత్యేక పూజలు.మహా అన్నదానం



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి)** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు రఘునాథపల్లి ఎస్సై నరేష్ యాదవ్ మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి దంపతులు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అన్నదాత పేర్ని పరుశురాములు.స్థానిక యూత్ నాయకులు కొలుపుల పరశు రాం.. వీరస్వామి నర్సింలు నాగరాజు వీరేందర్ రాజు రవి లెనిన్ ప్రసాద్ కిషోర్ రాజు జి కే ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది ఎస్సై కంకల సతీష్ కుమార్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో వంగ సుదర్శన్ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం లో వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు 5 వ రోజు పూజ కార్యక్రమంలో బరిగే విజయ్ స్వర్ణలత దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం విజయ్ స్వర్ణలత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఎస్సై కంకల సతీష్ కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నదానం చేసిన దంపతులను అభినందించారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలన్నారు గణేష్ మండపాల వద్ద ఎవరికి ఇబ్బందులు కలకుండా చూడాలన్నారు యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ జిట్టా శ్రీకాంత్ జవాన్ పరమేష్ శ్రీరాముల హరి రెడ్డబోయిన నరసింహులు ఆలేటి భాను జంగా సాయికుమార్ మహేష్ దిలీప్ సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ వర్ధంతి సభలో కనిపించని అధికారులు

-బిజెపి మండల అధ్యక్షులు దుంపల సంపత్



**పాలకుర్తి సెప్టెంబర్11( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో అధికారులు రాలేద, వారిని పిలువలేదని రాజకీయ పార్టీలే నిర్వహించరని ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం సంపత్ మాట్లాడుతూ ఐలమ్మ 39 వ వర్ధంతి సభకు మండల అధికారులు ఎందుకు రాలేదని, రాజకీయ నాయకులతో నిర్వహించడం దొరతనానికి నిదర్శనం అన్నారు. చాకలి ఐలమ్మ భూమి కోసం భూక్తి కోసం దున్నేవాడిదే భూమిని పేద ప్రజల కోసం దొరలకు వ్యతిరేకంగా పోరాడిందని తెలిపారు. ఐలమ్మ పోరాటాలను, పార్టీల ప్రచారాలకు వాడుకోవడం ఐలమ్మ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించ్చారని అన్నారు. ఐలమ్మ వర్ధంతి సభలో ఐలమ్మ చరిత్ర గురించి మాట్లాడాలి కానీ బిజెపి పార్టీని విమర్శించడం హాస్య స్పందనంగా ఉందన్నారు.

# గణపతి పూజలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ కన్వీనర్ శ్రీరాములు.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి.**

ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బజరంగ్ కన్వీనర్ శివరాములు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రబాబు. వి. వి. ఆర్ కాంప్లెక్స్ పరకాలలోని వినాయకుని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ చక్కగా భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుందని, ప్రజలందరూ కుల, మత వర్గ బేధం లేకుండా ఆధ్యాత్మికంగా కలిసి సంఘటితంగా ఉండాలని మనమందరం దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తూ సంస్కృతులను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో హిందూ సమాజం ఏకీకృతం రావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి గిరి ప్రసాద్, సునీల్, మహేష్, రమేష్, అఖిల్, వెంకటేష్, పూజారి హరి తదితరులు పాల్గొన్నారు.

# మండపాలకు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజ సామాగ్రి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్11, ప్రజా జ్యోతి.**

పరకాల కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో వినాయక పూజ సామాగ్రిని పరకాల పట్టణంలోని మండపాలకు గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి,పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కుంకుమేశ్వర ఆలయ మాజీ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిలర్లు పూర్ణ చారి, ఏకు రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చల్లా శశిరేఖ అస్తమయం

**జనగామ జిల్లా సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి):-**

భారత కమ్యూనిస్ట్ పార్టీ స్టేషన్ ఘనపూర్ మండలం మాజీ అధ్యక్షురాలు జిల్లా నాయకురాలు పార్టీ సీనియర్ నాయకురాలు చల్లా శశిరేఖ గారు బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె పార్థివదేహాన్ని జిల్లా పార్టీ నాయకులు సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఆమె త్యాగాలను, పార్టీ పట్ల ఆమె నిబద్ధతను కొనియాడారు. ఆమె మరణం సిపిఐ కి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుగుణమ్మ, జనార్దన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కావటి యాదగిరి, యునుస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సొప్పరి సోమయ్య, నాగరాజు, తోట రమేష్, పైసా రాములు, రహ్మతుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు....

# భారీ వర్షాలతో కలిగిన నష్ట వివరాలను వెంటనే సమర్పించండి.





**-రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.3 కోట్లను కేటాయించింది..**

**-నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించాలి.**

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి.**


ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, ఏ ఏ పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈవో వాసంతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ నారాయణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కటాక్ష పూర్ పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలి

**-బిజెపి మండల కమిటీ డిమాండ్.**

**ఆత్మకూర్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి.**

జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కటాక్ష పూర్ చెరువులో అక్రమ నిర్మాణాలతో పాటు భూకబ్జాలు జరుగుతున్నాయి. వెంటనే నిర్మాణాలను కూల్చివేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ, కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రాన్ని బిజెపి నేతలు అందజేశారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు చెరువులు కబ్జాలకు గురైన ఎందుకు అధికారం పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జాతి రహదారి నానుకొనున్న కటాక్ష పూర్ పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. అన్ని శాఖల అధికారులు కబ్జా దారులతో కుమ్ముక్కై ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే చర్యలు



తీసుకోకుంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అక్రమ కట్టడాలను కూల్చే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు, బిజెపి జిల్లా ఫోటో కాల్ కన్వీనర్ ఎద్దులాపురం శ్రవణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇరుసట్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, బూత్ అధ్యక్షులు పిస్తాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లింగాధారిత హింసపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఆత్మకూర్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి.**

బాలికల సంరక్షణ మన భాధ్యత అని పెద్దాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత హింస, లింగ సున్నితత్వంపైన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతు బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతంగా బలంగా ఎదుగుతారు. భవిష్యత్ లో ఏ ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా ఎదుర్కొండం గాని, తప్పని పరిస్థితులలో తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఇందిర ట్రైనింగ్ కో ఆర్డినేటర్ సర్వోదయ సంస్థ మాట్లాడుతూ భావిభవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పిల్లల అవసరాలు, హక్కులు కల్పించాల్సిన భాధ్యత మన అందరిది అని అన్నారు.హక్కులు భంగం కలిగినప్పుడు హింసకు దారితీస్తుందని అన్నారు. సర్వోదయ సంస్థ పాఠశాలలో బాలపరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా,




వారికి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించి బాలబాలిక ల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు.12 మంది విద్యార్థు లతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు దేవేందర్, రాంచందర్ రావు, బాలునాయక్, సునీల్ కుమార్, అశోక్ వర్ధన్ రెడ్డి, పరిపూర్ణ చారి, భానుప్రసాద్, రవీందర్ పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ సంగెం మండల కమిటీ అధ్యక్షులుగా వేల్పుల అఖిల్ యాదవ్





**సంగెం,సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**

జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డా:మహమ్మద్ యాసిన్,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం.. జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ సునీల్ కుమార్,ఉపాధ్యక్షులు గంగుల అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సంగెం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంగెం మండల కన్వీనర్ గా వేల్పుల అఖిల్ యాదవ్ ను నియమించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అఖిల్ యాదవ్ మాట్లాడుతూ..తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునీల్ కుమార్,ఉపాధ్యక్షులు గంగుల అశోక్ కి కృతజ్ఞతలు తెలిపారు.NHRC సంస్థలో సభ్యునిగా ఎల్లప్పుడూ రాష్ట్ర అధ్యక్షుడికి సహకరిస్తామని సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని పేద ప్రజల తరపున చట్టపరమైన ప్రక్రియలతో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సమావేశంలో గీసుగొండ మండల కన్వీనర్ ఐలోని అభిషేక్ ఉన్నారు

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలఅన్నదానం

**కేసముద్రం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి ):**



పద్మశాలి సంఘ భవనం నందు నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.సామల ఉపేందర్-పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి హాజరవ్వగా తరాల వీరేష్ యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నర్సయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య,పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న,కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్,యూత్ అధ్యక్షుడు చెలమల్ల కిరణ్,భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్, గౌరవ అధ్యక్షులు సామల నర్సయ్య,కార్యవర్గ సభ్యులు సామల లక్ష్మీనారాయణ, మాధకుమార్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దాసరి ప్రభాకర్, దాసరి సుధాకర్ ,బొద్దుల జనార్దన్, బొద్దుల వీరస్వామి, బొద్దుల సతీష్, మాదా కుమారస్వామి, బత్తుల వీరన్న, బత్తుల కృష్ణమూర్తి, గడ్డం సంతోష్ ,సామల నాగేశ్వరరావు, సామల మల్లేష్,సామల శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి పై దాడి చేసిన కోతులు

**దేవరుప్పుల సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):-**

మండల వ్యాప్తంగా కోతులు బీభత్సం సృష్టిస్తూ హడలెత్తిస్తున్నాయి. కుక్కలను మించి కోతుల భయమే ప్రజలను వెంటాడుతోంది. దేవరుప్పుల మెయిన్ రోడ్ లో నివాసం ఉంటున్న మారోజు ప్లైవుడ్ షాప్ యజమాని మారోజు నరేష్ - రేఖ దంపతుల కుమార్తె సాన్వి అనే చిన్నారిని పై బుధవారం కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చికిత్స నిమిత్తం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మండల కేంద్రంతో పాటు మిగతా గ్రామాలలో కూడా కోతుల బెడద తీవ్రంగా ఉంది అని స్థానికులు వాపోతున్నారు. వీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే కూడా భయమేస్తుంది అని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని కోతుల బెడద నుండి రక్షించాలని మండల వాసులు కోరుతున్నారు.





## అన్ని దానాలలో అన్నదానం మహా గొప్పది



**పాలకుర్తి సెప్టెంబర్11( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో గౌడ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు బుధవారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా ఎడవెల్లి పుష్పలత సోం మల్లయ్య గణపతికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు,గంగు కృష్ణమూర్తి,వీరమనేని వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న,వీరమనేని తిమ్మారావు, గౌడ సంఘం నాయకులు కమ్మగాని నాగన్న, కమ్మగాని చుక్క సారయ్య, కమ్మగాని పరశరాములు, బండి కొండయ్య, బండి కిరణ్, కమ్మగాని శ్రీకాంత్,కమ్మగాని మంజుల పరమేశ్వర్,గౌడ కాలనీ విగ్నేశ్వర కమిటీ అధ్యక్షుడు కమ్మగాని నరేష్, గౌడ్ కోశాధికారి తోట్టె సంపత్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం

- రక్తదానం చేసిన అటవీశాఖ సిబ్బంది
- ములుగులో బైక్ ర్యాలీ చేసిన సిబ్బంది



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం అటవీ అభివృద్ధికి తోడ్పడి అసువులు బాసిన అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా అటవీశాఖ ఉద్యోగులతో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,ఎఫ్ఆర్ఓ డోలి శంకర్ జెండా ఊపి బైక్ ర్యాలీ ఫారెస్ట్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో ముందుగా ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,తాడ్వాయి ఫారెస్ట్ డివిజన్ అధికారి వజ్రారెడ్డి, ములుగు డివిజన్ సిబ్బంది, తాడ్వాయి డివిజన్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అత్యవసర పరిస్థితులలో ఉన్నవారి కోసం రక్తదానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది,వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపాలిటీ లో 100 కోట్ల నిధుల మీద ఆడిటింగ్ చేపించాలి

– యాసారపు కరుణాకర్



జనగామ జిల్లా సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి):-

జనగామ మున్సిపాలిటీలో గత ఆరు సంవత్సరముల నుండి 100 కోట్ల రూపాయల నిధులను ఆడిటింగ్ చేయకుండా లెక్కలు దాచడం లో ఉన్న ఆంతర్యం ఏమిటని జనగామ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ అన్నారు.ఈ రోజు జనగామ కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కరుణాకర్ జనగామ మున్సిపాలిటీలో అధికారపక్షం ప్రతిపక్షం అని తేడా ఏమీ లేదని కౌన్సిలర్ లు,అధికారులు అందరూ కలిసి గత ఆరు సంవత్సరాల నుండి ఆడిటింగ్ చేయకుండా మున్సిపల్ సమావేశాలలో రసాభాస చేసి విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని,ఆడిటింగ్ చేయాలని డిమాండ్ చేయడం లేదు అని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులు రెండుసార్లు తనిఖీలు చేశారు కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తనిఖీల వివరాలు వెల్లడించలేదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులలో నాణ్యత ఉండడం లేదు అని ఇప్పటికైనా జనగామ కలెక్టర్ చొరవ తీసుకొని ఆడిటింగ్ చేపించి నిజానిజాలను వెలికి తీయాలని ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ముక్క వెంకటయ్య పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్య.ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నేతలు



రఘునాథపల్లి, సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి)

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలో వారి స్వగృహంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆరూరి గంగ నేపథ్యంలో మహిళలు జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ నాయకత్వంలో సన్మానం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం ఎంపీని ఎమ్మెల్యేని కలవడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు అలాగే త్వరలో మండల సమస్యల పరిష్కారానికి పాటుపడతామని ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని వారు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలోఎంపీటీసీ పేర్ని ఉషా రవి,పొన్నగంటి నర్సింగ్, బోనాసి కొమురయ్య, ఎస్సీ సెల్ మహిళలు మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏకంగా జిల్లా కలెక్టర్ పై ఇన్ని ఆరోపణలా...

-కథనానికి స్పందించిన ,ఉన్నతస్థాయి అధికారులు,నిఘా వర్గాలు.....!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి)

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగుల గురించి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సిఎంవో కార్యాలయం అధికారులు అత్యవసరంగా సంబంధిత నిఘా వర్గాలతో వాస్తవిక పరిస్థితులపై అరా తీసి నివేదిక తెప్పించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇంత తెలిసిన తర్వాత కూడా ఒకటి రెండు రోజుల్లో చర్యలు తీసుకోక పోతే కొంత మంది ఉద్యోగులు,అధికారుల వేధింపులు భరించలేక జిల్లా కలెక్టర్ ను కలిసి మరల మూకుమ్మడిగా తమ గోడును వెళ్ళబోసుకోనున్నట్లు సమాచారం.తదుపరి చర్యలు తీసుకొని యెడల జిల్లా కలెక్టర్ పేషి ముందే ధర్నా చేస్తారని తొటి ఉద్యోగులు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.సాటి ఉద్యోగికి విలువ ఇవ్వని ఆ అధికారులకు,అసలు మనిషికే విలువ ఇవ్వని అనుకున్నట్లు మొన్నటికి మొన్న పక్కనే ఉన్నా ఖమ్మం జిల్లా కలెక్టర్ సీసీ రఫీ సంబంధిత అధికారులకు సంబంధించి ఓ కార్ డ్రైవర్ కు ఫోన్ చేసి వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మరవక ముందే,మూకుమ్మడిగా మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులకు సంబంధించి కొంతమంది ఉద్యోగుల పై, అధికారులు తమ దుర్బుద్ధి ప్రయోగించడంతో పాటు సంబంధం లేని కార్యాలయాల్లో తిష్ట వేసి ఇతర కార్యాలయ ఉద్యోగులు వచ్చి ఏమైనా సంబంధిత ఇతర శాఖల పైల్స్ గురించి అధికారులతో చర్చించినా,వారు ఎందుకు ఈ కార్యాలయానికి వచ్చారనీ,వారితో మీకేంటీ సంబంధం అని,అర్జీ దారులు వచ్చి తమ సమస్యలను అడిగిన ప్రతి సందర్భంలో సమాధానం చెప్పన్న కూడా ఎందుకు టైం పాస్ చేస్తున్నారని తన దుర్బుద్ధితో నానా మాటలు అని,అక్కడ ఉన్నా కుర్చీలు కూడా తీసెంచినట్లు సమాచారం.ఈ



ప్రజాజ్యోతి

11 Sep 2024 - Page 9

ప్రజాజ్యోతి బుధవారం 11 సెప్టెంబర్ 2024

### ఏకంగా ఓ జిల్లా కలెక్టర్ పై ఇన్నీ ఆరోపణలా..

-జిల్లా సమీకృత కార్యాలయ ఉద్యోగుల గోడు పట్టించుకోని జిల్లా కలెక్టర్ సామాన్య ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని చర్చించుకుంటున్న ఉద్యోగులు.!

-అతి త్వరలో మహబూబాబాద్ జిల్లా నుండి ట్రాన్స్ఫర్ కాబోతున్న జిల్లా కలెక్టర్......

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి)

మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో గత కొన్ని నెలలుగా అనగా ప్రస్తుత కలెక్టర్ వచ్చినా అనంతరం ఎన్నికల నేపథ్యంలో వివిధ జిల్లాల నుండి బదిలీ అయి వచ్చినటు వంటి కొంతమంది ఉద్యోగులు తమకు కేటాయించిన శాఖలే కాకుండ, తమ స్థాయి తమ హొదా కంటే ఉన్నత స్థాయి అధికారులపై జూలం చూపిస్తారని మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఉద్యోగుల్లో అంతర్లీనంగా చర్చ జరుగుతుంది.ఎందుకంటే జిల్లా మొత్తం అతని చేతిలో ఉందని అందరికీ చెప్పుతూ, జిల్లా ప్రజలు ఎవరైనా తమ సమస్యల నివృత్తి కోసం వచ్చిన లేక వారు ఇచ్చిన పిర్యాదు(అర్జి) పరిశీలన ఎక్కడి వరకు వచ్చిందని తెలుసుకోవడానికి వచ్చిన వారితో కూడా దురుసుగా మాట్లాడుతూ,అవమాన పరుస్తూ కించపరిచి మాట్లాడుతున్నట్టు సమాచారం.జిల్లా ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఆ సంబంధిత సెక్షన్ల హొదాలో పనిచేసి అందరి మెప్పు పొందామే తప్ప ఇలా బజారుపాలు కాలేదని మాట్లాడుకోవడం జిల్లా సంయుక్త కార్యాలయం మొత్తం హాట్ టాపిక్ గా మారింది.ఇంకా ఈ జిల్లా సమీకృత కార్యాలయంలో “గురు శిష్యులు” ఇద్దరు ఒకే శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారని సమాచారం. మిత్రమా ఓడలు బండ్లు బండ్లు ఓడలు అవుతాయి అనడంలో సందేహమే లేదు అందుకు ఇదే ఉదాహరణ,వీరందరు గతంలో ఖమ్మం జిల్లా నుంచి వచ్చి వీరి అధికార స్వభావాన్ని ఇక్కడి ఉద్యోగులపై చూపిస్తున్నట్లు చర్చ.జిల్లా కార్యాలయానికి ఇష్టారాజ్యంగా వస్తూ తన దురహంకారంతో ఉద్యోగస్తులను నానా అవస్థలకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఒక ఉద్యోగి తన మీద కంప్లయింట్ ఇస్తున్నాడని తెలుసుకొని,ఆ ఉద్యోగిని కూడా చాలా అవస్థలకు గురి చేస్తూ రోజురోజుకు అందరి ఉద్యోగుల ముందు పరువు తీస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. చివరికి ఆ ఉద్యోగి తన గదిలోకి పిలిచి కుల దూషణ కూడా చేసినట్లు సమాచారం.ఆ ఉద్యోగులు ఈ చిత్రహింసలు తట్టుకోలేక పక్క జిల్లాలో ఐదు రోజుల క్రితం జరిగిన సంఘటనల లాగే ఆత్మహత్య చేసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇన్ని జరుగుతున్నా కూడా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవటం ఏంటని అనుకుంటూనే త్వరలో జిల్లా కలెక్టర్ కూడా ట్రాన్స్ఫర్ అవుతున్నారు కదా ఇంకేం పట్టించుకుంటాడని బాహాటంగానే చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే జిల్లా కలెక్టర్ కూడా ఏ ఫైల్ పెట్టినా కూడా అంతా దాట వేసే ధోరణిలోనే చూస్తా చేస్తా అని,చాలా ఫైల్స్ వెనక్కి పంపించినట్లు తెలుస్తోంది.అదే విషయాన్ని ఉద్యోగులకు కూడా చెబుతున్నట్టు ఉద్యోగులు కూడా అతనికి ఎదురు చెప్పలేక సరే సరే అంటూ దాట వేసుక వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

అధికారుల ప్రవర్తన చూస్తుంటే గతంలో రజాకారుల పాలన తెలంగాణలో కూడా ఇలానే ఉండేదేమో అని ఉద్యోగులు అనుకుంటున్నట్లు సమాచారం.ఈ సంఘటన మొత్తం ఎవరిపై వేటు పడుతుందాని ఆ అధికారుల్లో గుండెల్లో గుబులు మొదలైనట్లు విశ్వసనీయ సమాచారం వేచి చూద్దాం ఏ అధికారిపై వేటు పడుతుందో తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి తగు ఆదేశాలు అతి త్వరలో వెలువడనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా.

-కుందూరుపల్లి, భాస్కరగడ్డలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 11.

రానున్న రోజుల్లో భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లి, భాస్కరగడ్డ లో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుండి రూ.1 కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పట్టణవాసుల దాహార్తి తీర్చేందుకు ఇటీవల అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణం ఇదివరకే చేపట్టినట్లు తెలిపారు. రోజురోజుకు



పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో, భవిష్యత్తులో పట్టణ వాసులకు త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు చోట్ల సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

-గ్రామాల్లో చెరువుల సందర్శన -చెరువుల వద్ద క్యూలైన్ పాటించాలి

-మద్యం సేవించి నిమజ్జనాలకు వెళ్లకూడదు -నర్మెట్ట సీఐ సాయిరమణ

బచ్చన్నపేట సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకారం అందించాలని నర్మెట్ట సీఐ సాయిరమణ అన్నారు. బుధవారం బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ కుమార్ తో కలిసి బచ్చన్నపేట గుడి చెరువును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సాయి రమణ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనాలు అతి జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. అందుకు గాను చెరువుల వద్దభారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ పాటించి నిమజ్జనాలు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు మద్యం సేవించి నిమజ్జనాలకు వెళ్ళొద్దన్నారు.అత్యంత భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలు జరుపుకోవాలన్నారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా నిమజ్జనాలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ ఫణికిషోర్, ఎంపీడీవో మల్లికార్జున్, ఆర్ఐ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది,యాకన్న, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.